# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 22 నవంబరు, 2024 | పేజీలు :7


## ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం




**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం గురువారం నిర్వహించారు .ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో వివిధ హోదాలలో ఉన్న ఖాళీలను అడ్రియాల ప్రాజెక్ట్ ఉద్యోగులతో భర్తీ చేయడం, ఓ.సి.2 లోని డంపర్లు, డోజర్లలో ఎయిర్ కండిషనర్ మరమ్మత్తులు చేయడం, సెంటినరీ కాలనీ నుండి గోదావరి ఖని వరకు ప్రస్తుతం ఉన్న రహదారిని 4 లైన్ల రహదారిగా విస్తరించడం, నెలవారి ఇన్సెంటివ్ చెల్లించడం, ఉత్పత్తి నెలలలో ఉద్యోగులను ప్రోత్సహించడం కోసం స్పెషల్ ఇన్సెంటివ్, ఇ.పి.ఆపరేటర్లకు గ్రేడ్ పదోన్నతి కల్పించడం లాంటి పది అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి, ఎ.రామారావు, సాయికృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# చలి పంజా... వృద్దులు, చిన్నారులు గజగజ

* రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత
* గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు.
* ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, వృద్ధులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రాష్ట్రంలో ఒక్కసారిగా చలి విజృంభించింది. దీంతో మండల ప్రజలు చలితో గజగజ వణికిపోతున్నారు. గత 4 5 రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా క్షీణించడంతో సాయంత్రం ఐదు గంటలు దాటితే చాలు, ప్రజలు అడుగుబయట పెట్టలేక పోతున్నారు. పెరిగిన చలితో వృద్దులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి నుండి రక్షణ పొందేందుకు ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉండడంతో రాత్రి పూట చలిమంటలు వేసుకుంటున్నారు. రాత్రి ఏడు గంటలు దాటితే ఎవరూ బయటకు రావడం లేదు. ఉదయం కూడా ఎక్కడా చూసినా ప్రజలు చలి మంటలు కాగుతూ కనిపిస్తున్నారు. చలి నుండి ఉపశమనం పొందేందుకు రగ్గులు, జర్కిన్‌లు, మఫ్లర్లను ధరిస్తున్నారు. చలి తీవ్రత పెరగడంతో ముఖ్యంగా వృద్దులు, చిన్నారులు అవస్థలకు గురవుతున్నారు. పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణం మారడంతో చాలా మంది జ్వరం, జలుబు, దగ్గుతో ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉంటాయని, దీంతో ప్రజలు ఆహార నియమాలు పాటిస్తూ పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధానంగా ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు, 65ఏళ్ల పైబడిన వృద్దులపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది.



# ఆధునిక చట్టాలపై అవగాహన అవసరం

### ఎస్‌పిఎఫ్ డిజి డా.అనీల్ కుమార్



**ప్రజాపక్షం/ఎడపలి:** సమాజంలో పోలీసు వ్యవస్థ కీలకమైనదని, ప్రజల దైనందిన జీవితంలో రక్షణగా ఈ వ్యవస్థ 24గంటలు పని చేస్తుందని, ప్రతి ఒక్కరికీ ఆధునిక చట్టాలపై అవగాహన ఉండాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ డా.అనీల్ కుమార్ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ శివారులోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (సీటీసీ)లో నూతన కానరిస్టేబుళ్ల దీక్షంత్ ఫరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల నుంచి గౌరవ వందనం పూర్తి చేసుకున్న 250మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడు వారి ఆశయాలు, అభిప్రాయాలు, అవసరాలకనుగుణంగా పని చేస్తూ ప్రజల మన్ననలను పొందాలని వారికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పోలీసింగ్ వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయని దేశంలోనే తెలంగాణ పోలీస్ అంటే చాలా గౌరవం ఉంటుందని, చెడ్డ పేరు రాకుండా చూసే బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి కానిస్టేబుల్ ఆధునిక చట్టాలపై, సాంకేతికపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకున్నప్పుడే ప్రత్యేక గుర్తింపు వస్తుందని వెల్లడించారు. కానిస్టేబుళ్లలో 80శాతం మంది గ్రాడ్యుయేట్లు, 20శాతం మంది పోస్టు గ్రాడ్యుయేట్లు ఉన్నారని, తమ తమ విధులను సక్రమంగా బాధ్యతలతో నిర్వహిస్తారని ఆశిస్తున్నానన్నారు. ఈ ముగింపు కార్యక్రమం అనేదీ మీ జీవితాలలో గుర్తు పెట్టుకునే ఒక సుదనమని, మైలురాయి వంటిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16శిక్షణ కేంద్రాలలో పాసింగ్ అవుట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్‌కు దేశంలో మంచి గుర్తింపు ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ తమ విధులు సక్రమంగా నిర్వహిస్తూ, మంచి ప్రతిభ కనబర్చాలని, ఉద్యోగంలో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎక్కడ పని చేసినను జాతీయ సమగ్రతను కాపాడాలని అన్నారు. పోలీసుగా ప్రజల మాన, ప్రాణాలను కాపాడాలని, ఇంతటితో ఆగకుండా ఉన్నత స్థాయి పరీక్షలు రాసి ఐఎఎస్, ఐపీఎస్‌లుగా ఎదగాలని కోరారు. సమాజం ప్రతీ ఒక్కరినీ గమనిస్తుందని, సమాజంలో ఉన్నత పౌరులుగా గుర్తింపు పొందేలా ఉండాలన్నారు. దీక్షాంత్ పరేడ్‌లో మీ ప్రదర్శన చాలా బాగుందని, శిక్షణ ఇచ్చిన సిబ్బందిని అభినందిస్తున్నానని, ప్రతీ సిబ్బందికి ఆర్థిక క్రమశిక్షణ అనేది అత్యంత ఆవశ్యకం, సులువుగాడబ్బు సంపాదన మార్గాల వైపు చూడకుండా తమ తమ జీవితాలను ఆదర్శప్రాయంగా ఉంచుకోవాలని సూచించారు. మీరు పోలీసులు కావడానికి సహకరించిన మీ తల్లిదండ్రులందరినీ అభినందిస్తున్నానన్నారు. ఈ శిక్షణ కాలంలో ప్రతీ ఒక్కరికీ కొత్త చట్టాలపై అవగాహన, ఫైరింగ్, దేహదారుఢ్యత, ఆత్మస్థైర్యంపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్ సిహెచ్ సింధు శర్మ, సిటిసి వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్ అలీ, అదనపు డిసిపి లు , 7వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్, నిజామాబాద్, ఆర్మూర్, రిజర్వ ఇన్‌స్పెక్టర్లతో పాటు శిక్షణ పొందిన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

### రాత్రికి రాత్రే మానేరు వంతెన సామాగ్రి మాయం
### సంబంధిత అధికారులు చోద్యం

**ప్రజాపక్షం/ముత్తారం:** రాత్రి అయితే చాలు దొంగలు బాబాయ్ దొంగలు అన్నచందంగా ముతాగా ఏర్పడి వంతెన నిర్మాణానికి సంబంధించిన ఇనుప రాడ్లు, విద్యుత్ మోటార్లు, కాపర్ వైర్లు తోపాటు తదితర సామాగ్రిని వదలకుండా అందిన కాడికి దొంగలు దోచుకువెళ్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.?పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరు వంతెన నిర్మాణ పనులు చాలా ఏళ్లుగా నిలిచిపోవడంతో వంతెనకు సంబంధించిన సామాగ్రిని కొంతమంది దొంగలు రాత్రి అయితే చాలు మానేరు ఒడ్డున ఉన్న తాత్కాలిక షెడ్డు రూముల తాళాలు పగలగొట్టి మరి సామాగ్రిని దోసుకు వెళ్తున్నారు.ఇప్పటికే వంతెన నిర్మాణ పనులు చాలా ఏళ్లుగా నిలిచిపోయి బ్రిడ్జి నిర్మాణ పనులు జరగకపోగా ఇరు జిల్లాల ప్రజల కల నెరవేరకుండా పోయింది. అంతేకాకుండా గత కొద్ది నెలల క్రితమే వంతెన నిర్మాణానికి సంబంధించిన గడ్డార్లు కూలిపోయిన సంగతి తెలిసిందే. ఒక రకంగా చెప్పాలంటే కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి తోడు వంతెన నిర్మాణానికి సంబంధించిన పిల్లర్ గార్డర్లు కూలిపోగా వారికి నష్టం వాటిల్లింది. అయినా కూడా కొంతమంది దొంగలు మాత్రం వంతెన నిర్మాణానికి సంబంధించిన సామాగ్రిని రాత్రిపూట ఇనుప రాడ్లు, సపోర్టు ఇనుప ప్లేట్లు, విద్యుత్ మోటార్లు, కాపర్ వైర్లు తోపాటు భారీగా నిల్వ ఉన్న సామాగ్రి మొత్తం దొంగలు దోచుకువెళ్తున్నారు. మానేరు వంతెనకు సంబంధించిన సామాగ్రిని దొంగలించిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇరు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.





## హెల్త్ సబ్ సెంటర్ పనులు ప్రారంభం..



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్ పల్లి మండలంలో వెంపేట్ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌ను గత 2 సంవత్సరాలక్రితం మంజూరు అయింది, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గ్రామంలో స్థలాన్ని కేటాయించలేదు. ఈ విషయం పై బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర రెడ్డి, చోరువతో మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్, గుములాపూర్ మాజీ ఎమ్‌పిటిసి వెంకటేష్ , వారిని ఒప్పించి 3 గుంటలు సోంత స్థలాన్ని , గ్రామ అభివృద్ధి కమిటీ వారు తీసుకొని హెల్త్ సబ్ సెంటర్ కోరకు అర్పన హెల్త్ అధికారులకు స్థలాన్ని అందజేశారు. గురువారం కేటాయించిన హెల్త్ సెంటర్ స్థలంలో భూమి పుజ చేసి పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, మండల వైద్య అధికారులు సత్యనారాయణ గౌడ్, అంజిరెడ్డి, పంచాయతీరాజ్ డివిజన్ అధికారి అన్వర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్ శేఖర్ గౌడ్, మాజీ ఎమ్‌పిటిసిలు, గ్రామ కార్యదర్శి అశోక్, కాంటాక్టర్ గంగారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు

## మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో గురువారం మత్స్యకారుల ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సంధర్భంగా ముదిరాజ్ జెండాను అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా మండల అధ్యక్షుడు పోలువైన బిక్షపతి మాట్లాడుతూ ముదిరాజ్ జెండాతో మత్స్యకారుల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొచ్చిన సంఘం ముదిరాజ్ సభ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జి గుల్ల రాజు, మండల యూత్ అధ్యక్షుడు పోలు భరత్, పిట్టల సమ్మయ్య, ఎడ్ల తిరుపతి, పోలవేణి భాగయ్య, పప్పు రాజు, ఎడ్ల సాదయ్య, ఎడ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హామర్ త్రోలో ఎంపికైన విద్యార్థి

**ప్రజాపక్షం/జమ్మికుంట:** హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి హామర్ త్రో పోటీలలో జడ్పిహెచ్ఎస్ బాలురు జమ్మికుంట పాఠశాలకు చెందిన రేణికుంట్ల మల్లికార్జున్ (10వ) విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయి అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విధ్యార్థులు పాల్గొని ఆ విధ్యార్థిని అభినందించారు.

## ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/గంగాధర:** తెలంగాణలో 90 శాతం ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబీసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల రవి ఆద్వర్యంలో గురువారం గంగాధర మండల డిప్యూటీ తహసీల్దార్ హెచ్.వినయ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గాజుల రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజలు విద్యా, వైద్యం , ఉపాధి, ఇల్లు, భూమి వంటి ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలందరికీ కేజి నుంచి పిజి వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం ప్రతి గ్రామంలో ఆధునిక ఆసుపత్రిని నిర్మించాలన్నారు. ప్రజలందరికీ గౌరవప్రదమైన ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులందరికీ సాగునీటి సౌకర్యం ఉన్న ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైనవారందరికీ 200 గజాలలో నాలుగు గదుల ఇల్లు నిర్మించాలన్నారు. పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పును తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా కమిటీ సభ్యులు అన్నారం బాబు, గంగాధర మండల అధ్యక్షుడు నరేష్, రమేష్, రఘు తదితరులు న్నారు.

## మత్స్యకారుల దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం, కేషనపల్లి గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లోని మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కుక్కల చందు, మూగ సంపత్ తో పాటు ఆయా గ్రామాలకు ముదిరాజ్ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రధాన కోడళ్ళు ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మత్స్యశాఖ అధ్యక్షులు కుక్కల చందు, మూగ సంపత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉండడంతో మత్స్యకారులు చేపల పెంపకంలో ముందడుగులో ఉన్నారన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కల చందు, మల్యాల రాజయ్య,కలవేనా బాల మల్లు,ముదిరాజ్ కుల సంఘ పెద్దలు ఓదెలు, మాజీ సర్పంచ్ తూటీ రజిత రఫీ, మూగ సంపత్, కలవేన సదానందం తోపాటు ముదిరాజ్ కుల సంఘం నాయకులు ఉన్నారు.

## 'చెకుముకి'తో శాస్త్రీయ దృక్పథం పెంపు



**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి చెకుముకి పోటీలు దోహదపడతాయని మండల విద్యాధికారి ఇరుగురాల ఓదెలు అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం ఆవరణంలో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించగా పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు, మండల స్థాయి పోటీలో జెడ్పిహెచ్ఎస్ ఓడేడు, పోతారం, ముత్తారం, అడవి శ్రీరాంపూర్,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ చెకుముకి పోటీలలో విద్యార్థులు మండల స్థాయిలో 40 మార్కులకు గాను 18 మార్కులు సాధించిన అడవి శ్రీరాంపూర్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ ఓదెలు మాట్లాడారు. జన విజ్ఞాన వేదిక వారు సమాజంలో శాస్త్రీయ దృక్పథను పెంపొందించే క్రమంలో ప్రతి సంవత్సరం పాఠశాల స్థాయిలో,మండల స్థాయిలో, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెరగడానికి ఎంతగానో కృషి చేస్తున్నారని అలాగే విద్యార్థులకు కూడా ఎందుకు ఏమిటి ఎలా అనే అంశాలను విశ్లేషిస్తూ సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. గెలుపొందిన, పోటీలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ఓడేడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, సైన్స్ ఉపాధ్యాయులు బద్రి, శ్రీనివాస్, సునీల్ రెడ్డి, ఆర్టిఐ కోఆర్డినేటర్ చిగురు విద్యాసాగర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులే రాష్ట్ర ప్రగతికి సోపానాలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులే రాష్ట్ర ప్రగతికి సోపానాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల మత్స్య పారిశ్రామికసహకార సంఘం అధ్యక్షుడు గుర్రాల మల్లేశం అన్నారు.ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం,ప్రపంచ మత్స్య దినోత్సవం పురస్కరించుకొనిఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ భవన్ లో గుర్రాల మల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఎగురవేసి వేడుకల్లో నిర్వహించారు. అనంతరం గుర్రాల మల్లేశం మాట్లాడుతూ ముదిరాజుల బిడ్డలు ఏళ్ల తరబడి తమ హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజుల భవిష్యత్తు కోసం ప్రత్యేక జీవోను తీసుకువచ్చి బీసీ డీ నుండి ఏ లో చేర్చే ప్రక్రియలో భాగంగా ఆడినెస్ జారీ చేసిన కొందరు కావాలని కుట్రపూరితంగా అక్రమ కేసులు వేసి ముదిరాజు జాతిని అని చూపిస్తున్నారని అన్నారు.కామారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన డిక్లరేషన్లు అమలు చేయాలని, ముదిరాజ్ జాతిలో జన్మించిన ఎందరోవిద్యార్థులుతమకు అవకాశాలు రాకనిరాశ నిస్పృహలకు లోనయ్యారనిప్రస్తుత ప్రభుత్వంప్రకటించిన విధంగా ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు గూడెల్లి తిరుపతి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ గర్రగంటి కుమార్ బాబు, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం నాయకులు బోయిని వినోద్, పండుగ నాగరాజు, భూమేష్నాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న ప్రజా పాలన కళా యాత్ర

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర జోరుగా సాగుతుంది. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ లను కవర్ చేసేలా జిల్లాలో ఉన్న 20 తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి ప్రతి బృందం రోజుకు మూడు ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు చేసేలా కార్యాచరణ రూపొందించడం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు ,రామగిరి మండలాల్లో ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుని, ప్రస్తుతం జూలపల్లి , కమాన్ పూర్ మండలాలో జరుగుతుంది.

## ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాలలో మత్స్య పారిశ్రామిక, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కనుకుల,గర్రెపల్లి, సుల్తానాబాద్, మద్దిగుంట, నర్సయ్యపల్లి, లతోపాటు అన్ని గ్రామాలలో మత్స్యకారులువేడుకలను జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. గర్రెపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కుందేళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవం, ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనుకుల గ్రామంలో అప్ కబ్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ గరిగంటి కుమార్ బాబు, అధ్యక్షుడు కంకణాల కొమరయ్య ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.ఈకార్యక్రమంలోకార్యదర్శితిరుపతి, అనవేణి సది ఉపాధ్యక్షుడు లచ్చయ్య, డైరెక్టర్లు దినేష్, మహేష్, సంపత్, తిరుపతి, కనుకయ్య, కుందేళ్ల సంపత్,సాయిలు, రాజేశం ల తోపాటు మత్స్యకారులు, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇన్చార్జిగా శ్రీకాంత్ నియామకం



**ప్రజాపక్షం/ రామగిరి :** ఐఎన్టియుసి కోల్ మైన్స్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ & ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్ ఓసి 1 ఇన్చార్జిగా బెల్టు క్లీనింగ్ సెక్షన్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికుడు దాసరి శ్రీకాంత్ ను గురువారం నియమించారు.ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ కనీస వేతనాల సలహామండలి చైర్మన్ జనక్ ప్రసాద్ చేతుల మీదుగా ఈ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ధర్మపురి, RG3 ఏరియా ఇన్చార్జి ఉడత శంకర్ యాదవ్, బ్రాంచ్ సెక్రెటరీ మల్లారి మల్లారెడ్డి,జిల్లా ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్ తదితరులున్నారు.

## యూటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/తాండూర్ :** టిఎస్ యూటిఎఫ్ తాండూర్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి, జిల్లా ప్రధన కార్యదర్శి రాజా వేణు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల యూటిఎఫ్ అధ్యక్షుడిగా బి.దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా జి. సంపత్, ఉపాధ్యాక్షులుగా కె.ఖగపతి, పి.నాగచంద్రిక, కోశాధికారిగా ఎస్.శ్రీనివాస్, కార్యదర్శులుగా అశోక్, కళావతి, మల్లేష్, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా శిరీష్ కుమార్, మహిళా కమిటి కన్వీనర్ స్వప్న, సాంస్కృతిక కమిటి కన్వీనర్‌గా మనిషాలను ఎన్నుకున్నారు. ఎంపికైె మండల నూతన కమిటికి జిల్లా కమిటి అభినందనలు తెలిపారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన నిత్యాన్నదాన సత్రానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రటరీ గూడెపు సారంగపాణి, బిసి సెల్ మండల అధ్యక్షుడు ఆరెల్లి రమేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్లెం తిరుపతి రెడ్డి, మంకు ఐలయ్య, తదితరులు న్నారు.

# కోతుల బెడద సమస్యను పరిష్కరించండి



ప్రజాపక్షం/హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలో కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని 26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు గురువారం వినతి పత్రం అందజేశారు. పట్టణంలో కోతుల బెడద అధికంగా ఉందని, ప్రజలు బయటికి రావాలంటేనే భయపడుతున్నారని తెలిపారు. ప్రతి నిత్యం కోతులు ఎవరినో ఒకరిని గాయపరుస్తున్నాయని, వందల సంఖ్యలో కోతులు రోడ్ల పైకి, గోడలపైకి ఇళ్లపై యథేచ్ఛగా సంచారం చేస్తూ ఉండడంతో మహిళలు వృద్ధులు పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, రెవెన్యూ, పోస్టు ఆఫీస్, పోలీస్ స్టేషన్ ఇతర కార్యాలయాలకు వచ్చే సందర్శకులు, ఇందిరామార్గంలో వ్యాపారులు కోతుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుదీర్ఘకాలంగా ఈ సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారని, మున్సిపాలిటీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి కోతుల బెడదను నివారించాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట 26 వార్డు యూత్ నాయకులు తిప్పబత్తిని విజయ్, పల్లకిషోర్‌లు ఉన్నారు.

# శ్రీ మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ మహాలక్ష్మి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. ఈ మేరకు గురువారం తెల్లవారు జామున శ్రీ మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపన, యంత్ర, శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో యంత్ర ప్రతిష్ట, స్థాపిత దేవత, పూజనం, హవనం, బలి ప్రధానం, శిఖరం, బలి ప్రతిష్ఠ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆలయం వద్ద యజ్ఞ హోమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# ఆది శ్రీనివాస్ కెకె మహేందర్ రెడ్డి కృషి అభినందనీయం




ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : వేములవాడలో బుధవారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకి విచ్చేసి విజయవంతం చేసిన సమస్త ప్రజానీకానికి, వివిధ మండలాల అధ్యక్షులు కి కాంగ్రెస్ కార్యకర్తలకు పేరుపేరునా సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, ఆకునూరు బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకి దాదాపు 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి కారణం వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిల కృషి అభినందనీయం అన్నారు. వేములవాడ రాజన్న ఆలయంలో భక్తులకు సౌకర్యాలు మరింత మెరుగుపడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, కత్తెర దేవదాస్ ఆకునూరి బాలరాజు, ఎల్లా బాల్‌రెడ్డి, కాసర్ల రాజు, నక్క నరసయ్య, చెన్నమనేని కమలాకర్ రావు, రెడ్యా నాయక్, భీమారం శ్రీనివాస్, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీ సభ్యుడిగా ఎరవెల్లి నాగరాజు



ప్రజాపక్షం/కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ(ఎం) జిల్లా కేంద్రంలో బివై నగర్ షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 19,20వ తేదిలలో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జిల్లా 3వ మహాసభలకు రాష్ట్ర నాయకత్వం హాజరై, జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి నాగరాజు ఎన్నికైయ్యారు. నాగరాజు ఎస్‌ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో విద్యారంగ సమస్యలపై క్రియాశీలక పోరాటాలు చేసి గుర్తింపు పొందిన వ్యక్తిగా ఉన్నారు. సుద్దాల గ్రామ ప్రజాప్రతినిధి ఉప సర్పంచ్‌గా ఐదు సంవత్సరాలు పని చేస్తూ కోనరావుపేట పోడు భూముల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో ముందున్నారు. కేవిపిఎస్ జిల్లా సెక్రటరీగా సామాజిక ఉద్యమంలో దళితులపైన దాడులకు వ్యతిరేకంగా జిల్లాలో అనేక ఉద్యమాలు జిల్లాలో నిర్వహించారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఉద్యమాలకు కృషి చేస్తానని అన్నారు.

# మండల స్థాయిలో చెకుముకి పోటీ పరీక్షలు



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలస్థాయిలో చెకుముకి పోటీ పరీక్షల నిర్వహణ సంబరాలు 2024 నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్, సమగ్ర శిక్ష, తెలంగాణ ప్రభుత్వం సహకారంతో గురువారం నిర్వహించారు. మండలస్థాయిలో అన్ని పాఠశాలల 8,9,10 తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సైన్స్ టెస్ట్ నిర్వహించాలని కోరారు. దీనికి పాఠశాల స్థాయిలో 8వ తరగతి నుండి ఒకరు, 9వ తరగతి నుండి ఒకరు, 10వ తరగతి నుండి కరిని అనగా ముగ్గురు విద్యార్థులను ఎంపిక చ ఏశారు. తెలుగు మీడియం స్థాయిలో జడ్పీ ఉన్నత పాఠశాల మల్లూరు విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా, ఆంగ్ల మాధ్యమంలో ప్రభుత్వ పాఠశాల నిజాంసాగర్ విద్యార్థులు ప్రథమ స్థానంలో, కేజీబీవీ, నవోదయా, మోడల్‌స్కూల్ కేవీఎస్ పాఠశాల తరపున కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానంలో రావడం జరిగింది. ఈ మూడు పాఠశాలల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులకు నిజాంసాగర్ విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి, మహ్మద్‌నగర్ ఎంఈఓ అమర్‌సింగ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిజాంసాగర్ ప్రధానోపాధ్యాయుడు రామచందర్, మహ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల ఇంచార్జీ ప్రవీణ్‌కుమార్, జీవశాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేశారు.

# డిఎంహెచ్ఓ జిల్లా కార్యాలయంలో ఆర్ఎంపి, పిఎంపిలకు సమీక్ష సమావేశం





ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గురువారం రోజున జగిత్యాల జిల్లా స్థాయి ఆర్ఎంపి, పిఎంపీలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమైనది. జగిత్యాల జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీ, పిఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. తప్పుడు వైద్యం, అబార్షన్లు, ప్రసవాలు, కొన్ని రకాల సర్జరీలు చేస్తూ కొందరు ఆర్ఎంపీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అంతేగాకుండా విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ మందులను రోగులకు ఇస్తున్నారని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2010 ప్రకారం ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని ఆదేశించారు. ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాలప్రకారం నడుచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఆర్ఎంపీలు తమ చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లేదా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ప్రదర్శించాలని అన్నారు. క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో సూచిక బోర్డులను ప్రదర్శించరాదని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు సర్కారు సూచనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్సిడి టీబీ కేసెస్ గుర్తించడంలో జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు మీ వంతు సహకారం ఉండాలని తెలిపినారు. ఆర్ఎంపీలకు సూచనలివీ.డాక్టర్ మాదిరిగానే చాలామంది నకిలీ డాక్టర్లు మానసిక ఔషధాల ప్రిస్క్రిప్షన్లోనూ ఇష్టారాజ్యంగా మందులు రాస్తున్నారని తేలింది. అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ పి అర్చన, డాక్టర్ జైపాల్ రెడ్డి మరియు పాల్గొన్నారు. తదనంతరం జిల్లా ఆర్ఎంపీ పి.ఎం.పి అసోసియేషన్ నూతనంగా నియమింపబడిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ గారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏ రాజేశం హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ,భూమేశ్వర్ హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు షురు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ధర్పల్లి మండలం గోవింద్‌పల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జాతర గురువారం రోజు ప్రారంభమయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 21 నుండి 23 వరకు మూడు రోజుల పాటు జరుగుతాయని ఈ బ్రహ్మోత్సవాలకు మండల ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆలయ కమిటీ సభ్యులు గొల్ల రాజగణేష్, కర్రోల్ల శ్రీనివాస్, దొడ్డెనుక రాజేందర్, సంబేటి పెద్దన్నయ్య, ఒడ్డేటి జలందర్, చెరుకు నడ్పి గంగారాం గ్రామప్రజలు తెలిపారు.

# ఎమ్మెల్యేను అభినందించిన దీపాదాస్ మున్షీ

ప్రజాపక్షం/నిజాంసాగర్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ 100 సంవత్సరాల ఉత్సవాలు బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొనగా పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీలు ఏసీసీ సేవాదళ్ అధ్యక్షుడు లాల్‌జీ దేశాయి, సమద్., హన్మంతురావు, కేశవరావు, కనుకుల జనార్ధన్‌రెడ్డి, తెలంగాణ సేవాదల్ అధ్యక్షుడు జితేందర్ తదితర నాయకుల సమక్షంలో ఈ చారిత్రాత్మక వేడుకలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మద్నూర్ ఏఎంసీ చైర్మెన్ సౌజన్యను పరిచయం చేశారు. ఇంటర్వ్యూ ద్వారా నిరుపేద విద్యావంతురాలైన సౌజన్యనను ఏఎంసీ చైర్మెన్‌గా ఎంపిక చేయడం పట్ల దీపాదాస్ మున్షీ హర్షం వ్యక్తంచేస్తూ రాజకీయాల్లోకి కొత్త సాంప్రదాయాన్ని తీసుకువచ్చిన ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావును అభినందించారు.

# ఇసుక డంపులకు వేలం పాట



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్‌లో ఇటీవలే సీజ్ చేసిన ఇసుక డంపులకు గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జి. ప్రసాద్ వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి నర్సయ్య 51వెయ్యి రూ.లకు వేలం పాటి ఇసుక దంపులను కైవసం చేసుకున్నట్లు తహశీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈవేలంపాటలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఆర్ఐ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణ అధికారుల తనిఖీలు..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : మండలంలో ఉన్న గొల్లపల్లి శివారు ప్రాంతంలో గల రెండు రైస్‌మిల్లులు తనిఖీలు నిర్వహించారు.గురువారం అధికారులు సమీప ప్రాంతంలో గల తమ పంటపొలాలకు వ్యర్థపు నీటి ద్వార సమస్యలు తలెత్తుతున్నాయని తీగల ప్రవీణ్,రాకేష్,వినయ్ కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. రైసుమిల్లుల వ్యర్థపునీరుని సేకరించి ల్యాబ్‌కు పంపారు.పర్యవరణ అధికారుల అధ్వర్యంలో తనిఖీలను చేపట్టారు.ఇంజనీర్ బిక్షపతి వెంకటేశ్వర ఆగ్రో,రాజరాజేశ్వర ఇండస్ట్రీస్ యొక్క వ్యర్థాలు వెలుతున్న నీటి శాంపిల్స్ సేకరించి రిపోర్ట్స్ వచ్చిన తర్వాత చర్యలు చేపట్టడం జరుగుతుందని విలేకరుల ప్రకటనలో తెలిపారు.వారివెంట వీరేష్,కనకజ్యోతి ఉన్నారు.

## ఎస్ఈ గా కంకటి మాధవరావు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** హన్మకొండ కార్పొరేట్ ఆఫీస్ లో క్వాలిటీ కంట్రోల్ విభాగం లో పని చేసిన కంకటి మాధవ రావు పెద్దపల్లి కి బదిలీ అయ్యారు. గురువారం రోజు కంకటి మాధవ రావు సూపరింటెండింగ్ ఇంజనీర్ ,పెద్దపల్లి జిల్లా పదవి బాధ్యతలు చేపట్టారు. వారి సొంత గ్రామం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు ఆయన్ని సన్మానించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు అందరు సంస్థ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.

## మత్స్య సంపదను పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/బాన్సువాడ :** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమంతోపాటు మత్స్య సంపదను సృష్టించి మత్స్యకారుల జీవనోపాధిని పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కామారెడ్డి జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో నిర్వహించిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా మత్స్యకారుల జీవన స్తితిగతులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ అవినాష్ రెడ్డి, మత్స్య సహకార కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, జిల్లా అధ్యక్షుడు గాదం సత్యనారాయణకు జ్ఞాపిక అందజేశారు.

## వస్త్రాలు పంపిణీ..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** సత్యసాయి 23 వ జయంతి సందర్భంగా పారిశుద్య కార్మికులకు బట్టలను అందించారు.గురువారం బొప్పాపూర్ గ్రామంలో సత్యసాయి సేవాసమితి మందిరంలో కొండ రమేశ్‌గౌడ్ దంపతులు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.పారిశుద్య కార్మికులు వారికి దన్యవాదాలు తెలిపారు.

## ఆత్మహత్య చేసుకున్న నేత కార్మిక కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో నేత కార్మిక కుటుంబానికి చెందిన దుంపేటి సంతోష్ 25 ఆర్థిక ఇబ్బందులతో గురువారం ఆత్మహత్య చేసుకున్నాదు. ఈ వార్త తెలుసుకున్న టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దహన సంస్కారాలకు పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సరైన ఉపాధి అవకాశాలు లేక సంతోష్ బలవన్మరణం చెందాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో ఏర్పడిన సంక్షొభాన్ని నివారించేల ప్రభుత్వ ఆర్డర్లను ఇస్తూ ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పవర్లూమ్ కార్మికులకు 365 రోజులు ఉపాధి చూపించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆందోళనలకు గుర్రై ఇలాంటి నిర్ణయం తీసుకోవద్దని, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు. ఈ విషయం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందెల చూస్తామని అన్నారు. వీరి వెంట కౌన్సిలర్ సభ్యులు అన్నారం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మ రాజు, మామిడాల రమణ తదితరులు ఉన్నారు.

## సభను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు



**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడలో జరిగిన సభకు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా సభను విజయవంతం చేసిన ప్రజలకు మరియు పాత్రికేయ మిత్రులకు అందరికీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. వేములవాడ నియోజకవర్గానికి 1000 కోట్ల నిధులను కేటాయించడం ఈ వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల్లో చేయని పనులు పది నెలల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని వారన్నారు, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినటువంటి ప్రతి ఒక్క పనిని తూచా తప్పకుండా నెరవేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి వేములవాడ పట్టణ ప్రజల తరఫున రాజన్న భక్తుల తరఫున వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, అన్నారం శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్, అబ్దుల్ రజాక్, తంగేళ్ల గణేష్, తోట రాజు, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, తోట లహరి, కుతాటి రాజేశం, కొక్కుల రాజు, నాగుల మహేష్, పోతుగంటి వెంకన్న, మర్రిపల్లి రాజు, తదితరులు ఉన్నారు.

## సింగరేణి అధికారులు నిర్లక్ష్యం



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో సెంటనరికాలనీలో మటన్, చికెన్ ,చేపల మార్కెట్ కోసం నిర్మించిన 25 లక్షల రూపాయల నిధులు వృధా అవుతున్నాయని ,వెంటనే అధికారులు స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. గురువారం సెంటనరీ కాలనీ లో ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం మటన్, చికెన్ , చేపలు షాపులు ఒకే వద్ద ఏర్పాటు చేస్తామని సింగరేణి యజమాన్యం కార్మికుల సంక్షేమం కోసం 25 లక్షల తో గత ఆరు సంవత్సరాల క్రింద నిర్మాణం చేపట్టార ని ఇప్పటివరకు కూడా దానిని ప్రారంభించకపోవడం శోచనీయమని అన్నారు. కార్మికులు ఎంతో కష్టపడి కంపెనీ నీ లాభాలకు తీసుకువస్తే అధికారులు మాత్రం ఇలా వృధాగా ఇష్ట రాజ్యాంగ ఖర్చు పెడుతున్నారనీ వృధాగా ఉన్న మటన్, చికెన్, చేపల సెంటర్ ను చూసి సింగరేణి అధికారులపై కార్మిక కుటుంబాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారనీ ఇక్కడ అసాంఘిక కార్యకారపాలకు అడ్డాగా మారింద నీ వెంటనే ఈ యొక్క మటన్, చికెన్, చేపల మార్కెట్ సెంటర్ ను ప్రారంభించక పోతే ఆర్ జి 3జిఎం ఆఫీసును ముట్టడి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్, సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్, ఎండి జానీ ,సంతు, బాలయ్య, శంకర్ పాల్గొన్నారు.

## వరి కొయ్యల దహనంతో భూసారానికి ముప్పు



**ప్రజాపక్షం/ముత్తారం :** వరి కొయ్యల దహనానికి ముప్పు వాటిల్లుతుంది. భూమి యొక్క సారం కోల్పోతుతుందని మండల వ్యవసాయ అధికారి అనూష అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష గురువారం ప్రజాపక్షంతో మాట్లాడుతూ వరి కోతలు కోసిన తర్వాత కొయ్యలకు నిప్పు పెట్టకుండా ఆ కొయ్యలపై, సూపర్ పాస్పేట్ చల్లితే 15 రోజుల్లో కొయ్యలు మురిగి భూమికి బలమైన పోషకాలు అందుతాయని అన్నారు. వరికోయలు అలా మురగబెట్టడం వలన ఎరువుల ఖర్చు తగ్గి రైతులకు పెట్టుబడి ఆదా అవుతుంది. అన్నదాతలు వ్యవసాయ అధికారులు సూచనలు తీసుకుంటే పంటల ఖర్చు తగ్గదంతో పాటు అధిక దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. ప్రస్తుతం రైతులు యాసంగి సాగుకు సన్నద్ధమవుతున్నారు. రైతులు ఎక్కువ శాతం హార్వెస్టర్లతో వానాకాలం పొలాలను కోశారు. కోతలు కోసేటప్పుడు వరి కొయ్యలు కాస్త పెద్దవిగా ఉంటాయి. రైతులు ఈ కొయ్యలను తొలగించేందుకు ఖర్చవుతుందని భావించి కోత కోసిన వరి కొయ్యలకు మంట పెట్టి కాల్చేస్తున్నారు. అలా కొయ్యలు కాల్చడం వలన వేడికి భూమిసారం కోల్పోతుంది అని తెలిపారు. వరి కొయ్యలను కలియదున్నడం వలన మురిగి భూసార శాతం పెరుగుతుంది. వరి కోతల తర్వాత దుక్కి దేన్నేటప్పుడు సూపర్ ప్రజా పాస్పేట్ చల్లితే రెండు వారాల్లో వరి కొయ్యల కర్రలు మురిగిపోతుంది. అలా వరి కర్రలు మురగడం వలన భూమికి పోషకాలు అంది డిఏపి వాడకం సగం వరకు తగ్గుతుంది. వరి కోయలు కాల్చకుండా కలియదున్నితే ఎకరాకు టన్ను ఎరువు తయారవుతుందని అనుష తెలిపారు. వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వలన నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుంది. వరి కొయ్యలు కాల్చడం వలన సాగతో వాతావరణం దెబ్బతింటుందని వారు తెలిపారు. మండల రైతులందరూ కూడా వరి కోయ్యలను కాల్చవద్దని సూచించారు.

## బాధిత కుటుంబాలకు సెస్ చైర్మన్ చెక్కులు



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో గత కొద్దిరోజుల క్రితం విద్యుత్ ఘాతం తో మరణించిన ఇద్దరికీ సెస్ సంస్థ నుండి పరిహారంగా ఐదు లక్షల రూపాయల చెక్కులను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు బాధిత కుటుంబాలకు మంగళవారం అందించారు. చిక్కాల రామారావు మాట్లాడుతూ ఇల్లంతకుంటకు చెందిన రంగు రమేష్, అనంతగిరి చెందిన ఒగ్గని మహేష్ లు విద్యుత్ ప్రవాహం లో మరణించడం బాధాకరమన్నారు. ఇకముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా వినియోగదారులు తగు జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ మోటార్లు, పరికరాలు వాడే ముందు తన సంబంధించిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, ఏడిఈ శ్రీనివాసులు, ఏఈ నగేష్ కుమార్‌లు ఉన్నారు.

## ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి




**ప్రజాపక్షం/ఎడపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సంవత్సరం అవుతున్నా ఇప్పటికీ అమలు చేయడం లేదని, వెంటనే హామీలను అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ కోరారు. గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ ధన్వాల్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రతీ వికలాంగులకు ఆరు వేల పెన్షన్‌ను ఇవ్వాలని కోరారు. అవయవాలు లేని వికలాంగులకు ఆంధ్రప్రదేశ్‌లో వలే తెలంగాణలో కూడా 15వేల రూపాయాలను ఇవ్వాలని అన్నారు. అలాగే వితంతువులకు నాలుగు వేల పెన్షన్ అందచేయాలన్నారు. ప్రతి నెల ఐదవ తేది లోపు వికలాంగులకు, వృద్దులకు, వితంతులకు పెన్షన్లు అందచేయాలని అన్నారు. నూతన దరఖాస్తు దారులకు వెంటనే పెన్షన్లు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలను మొట్టమొదటగా వికలాంగులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల అధ్యక్షులు రాకేష్ వర్మ, మండల కార్యదర్శి గోవూర్ సాయిలు, మండల కోశాధికారి సాయమ్మ, మండల కమిటీ సభ్యులు లకం సింగ్, లలిత, సుజాత, లావణ్య, నరసాగౌడ్, శివ, సాయి, గంగాధర్, జావీద్, సవిత, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను అభినందించిన మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/పిట్లం:** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హైదరాబాద్‌లో వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేటివ్ చేనేత టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావ్‌ను, కిసాన్ జాతీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, వ్యవసాయ, రైతు సంక్షేమ కమీషన్ చైర్మెన్ కోదండరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మద్నూర్ ఏఎంసీ చైర్మెన్ ఎంపిక విదానాన్ని గురించి మంత్రికి వివరించారు. దేశంలోనే ఏ రాజకీయ నాయకుడు చేయని సాహసం చేసి, అందరికి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యేను మంత్రి కొనియాడారు. రాజకీయాల్లోకి యువతను ప్రోత్సాహించడం శుభపరిణామమని పేర్కొన్నారు. అనంతరం మద్నూర్ ఏఎంసీ చైర్మెన్‌గా ఎంపికైన సౌజన్యను మంత్రి తుమ్మల, కోదండరెడ్డిలు అభినందించారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన పులుగం సదాశివ తన సెల్‌ఫోన్ పోగొట్టుకుని సిఇఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకుని టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి సిఐ పి. రాజేంద్రప్రసాద్ గురువారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ పోయినా, దొంగిలించబడిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసుకుంటే త్వరగా కనుకొనేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. సిఐ వెంట టౌన్ ఎస్ఐ దీకొండ రమేష్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు బోర్ మోటర్, సామాగ్రి బహుకరణ

ప్రజాపక్షం/కాసిపేట: మండలంలోని ధర్మారావుపేట జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు గురువారం బోర్ మోటర్, సామాగ్రిని అందజేశారు. వాటర్ బోర్ పాడై నీటి ఎద్దడి ఉందని కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంఎల్ఏ విద్యార్థుల సమస్యల పరిష్కరించి వెంటనే బోరు మోటర్, దానికి సంబంధించిన సామాగ్రి ఇవ్వాలని ఆదేశించడంతో రత్నం ప్రదీప్ సామాగ్రిని అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ప్రదీప్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వడ్ల కొనుగోలు ప్రక్రియను ప్రారంభమైందని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తహసీల్దార్ మనోహర్ అన్నారు. గురువారం జన్నారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ జార మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో అగ్రికల్చర్, ఐకెపి అధికారులు, ప్యాడి సెంటర్ల ఇన్‌చార్జిలు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వరి కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో వ్యవసాయ అధికారి సంగీత, ఎఐ త్రిసంధ్య, ఎపిఎం బుచ్చన్న, ఆర్ఐ భానుచందర్, పాల్గొన్నారు.

## ఉచిత యోగ శిక్షణ..

ప్రజాపక్షం/కుంటాల : మండలకేంద్రంలో ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల ఆవరణలో యోగ శిక్షకురాలు మౌనిక ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ సెక్రెటరీ రాజబాపు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవించాలని పేర్కొన్నారు.

## కొమురం భీం విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/పెంచికలోపేట్: పెంచికల్‌పేట్ మండలంలోని పోతేపల్లి గ్రామంలో ఈనెల 24న కొమురం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివాసి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గోండ్వాన ఆదివాసి కోయ సంఘం జిల్లా అధ్యక్షుడు సోయం చిన్నన్న గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం రాజ్ గోండు రోపోటం 1854 పశ్చిమ బెంగాల్ కాస్ సిద్ధు 24 ఏళ్ల వయస్సులోనే బ్రిటీష్ వారిపై పోరాటంలో 2500 ఒకేసారి చంపబడ్డ చరిత్ర నుండి 1910 బస్తీర్‌లో బుంకార్ తిరుగుబాటు లాంటి పోరాటాన్ని కూడా ఆదివాసీల తిరుగుబాటు లాంటి పోరాటాన్ని కూడా ఆదివాసీల అస్తిత్వం కోసం పోరాటాలే నని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు టి. మధుకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాజ్ గోండు మండల అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు భుజంరావు, నిర్వాహకులు మడే అర్జు, సత్యనారాయణ, రమేష్, రాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటీయు,గిరిజన సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ కేంద్రలోని బిజెపి ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరుతూ నిర్మల్ పట్టణంలో కరపత్రాలను పంపిణీ ప్రారంభించడం జరిగింది.కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు.తీవ్రంగా నష్టపోతున్నారు.కేంద్రం బీజేపీ ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నవంబర్ 26వ తేదీన నిరసన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలని ఎస్కేయం కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్,సిఐటియు జిల్లా నాయకులు డి.పోశెట్టి,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడ సంశంభు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు గిని మురళీమోహన్,నిర్మల్ మండల అధ్యక్షుడు బర్కుంట గంగారం,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం రాజేష్ లు పాల్గొన్నారు.

## ముదిరాజుల హక్కుల కోసం పోరాడుదాం



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : ముదిరాజుల హక్కుల కోసం పోరాడుదామని తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు స్లేర్ల మురళి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ముదిరాజ్ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని పేర్కొన్నారు. బిసి(డి)లో ఉన్న ముదిరాజులను బిసి(ఎ)లో చేర్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజులు అన్ని విధాలుగా వెనుక పడ్డారని వారి సంక్షేమ, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జిల్లా కేంద్రంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల సంఘం మండల అధ్యక్షుడు పులి సతీష్, నాయకులు రవి, రాజేష్, నరేష్, బాలేష్, సాయిరాం, శంకర్, ఎన్.రవి, తిరుపతి, పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల జిల్లా వాడబలిజ సేవే సంఘం ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షుడు బొడెంకి మహేష్ అధ్యక్షతన గౌరవ అధ్యక్షుడు ఎర్రోళ్ళ మల్లయ్య సంఘం జెండా అవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నవంబర్ 21 ప్రపంచంలోని అన్ని దేవాలు రాష్ట్రాల జిల్లాల ప్రజలు మత్స్యకారుల దినోత్సవంను ఘనంగా నిర్వహించుకుంటు నృపటికి అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేమని ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లాలో మత్స్యకారులలో గంగపుత్రులు, వాడబలిజ, బెస్తలు ఉన్నారని వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చడానికి ఎలాంటి షరతులు లేకుండా వంద శాతం సబ్సిడీతో ఐదు లక్షల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజన్న, కుమార్ , చెవుల మధునయ్య, సత్తయ్య, చంద్రయ్య, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డేకేర్ సెంటర్‌లో మొక్కలు నాటిని వృద్ధులు



ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల పట్టణంలోని వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ఆవరణలో గురువారం పలువురు వృద్ధులు మొక్కలు నాటారు. ప్రకృతిని పరిరక్షించడంలో భాగంగా భావి తరాల వారికి మొక్కలను పెంచే ఆలోచన కల్పించడంతో పాటు వాటిని సంరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా మొక్కలు నాటిని వృద్ధులు కోరారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ళలో వీలైనచోట్ల, కుండీలలో, ఇంటి ఆవరణలో , పెరటిపైన, ఇంటి దాబాలపైన అనువైన స్థలాల్లో అవసరమైన మొక్కలను నాటడంతో పాటు పిల్లలను సైతం మొక్కలు నాటడంతో పాటు వాటిని రక్షించేందుకు అవగాహన కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డేకేర్ సెంటర్ అధ్యక్షుడు ఎన్‌వీరావు, కార్యదర్శి మహేందర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ



ప్రజాపక్షం/ఆసిఫాబాద్: అయ్యప్ప పడిపూజను భక్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి ఆసిఫాబాద్ పట్టణంలో అనార్థం శ్రీకాంత్ దంపతులు తమ నివాసంలో ఆలయ అర్చకుడు నాగేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను నిర్వహించారు. గణేషుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి చిత్రపటాలను పూలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా కలశం పూజతో పాటు అయ్యప్పకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, స్వాములకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బాల ప్రసాద్, స్వాములు ఆశీష్, రమేష్, కేదారి, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/తాండూర్: టిఎస్ యూటిఎఫ్ తాండూర్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చక్రపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా వేణు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల యూటిఎఫ్ అధ్యక్షుడిగా బి.దేవదాస్, ప్రధాన కార్యదర్శిగా జి. సంపత్, ఉపాధ్యక్షులుగా కె.భగపతి, పి.నాగచంద్రిక, కోశాధికారిగా ఎస్.శ్రీనివాస్, కార్యదర్శులుగా అశోక్, కళావతి, మల్లేష్, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా శిరీష్ కుమార్, మహిళా కమిటి కన్వీనర్ స్వప్న, సాంస్కృతిక కమిటి కన్వీనర్‌గా మనిషాలను ఎన్నుకున్నారు. ఎంపికైన మండల నూతన కమిటికి జిల్లా కమిటి అభినందనలు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/పెంచికలోపేట్: పెంచికల్‌పేట్ మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ నాగేశ్వరావు సమక్షంలో ప్రస్తుత మండల అధ్యక్షులు సముద్రాల రాజన్న, ప్రధాన కార్యదర్శి రాచకొండ రాజు ఆధ్వర్యంలో నూతన మండల అధ్యక్షునిగా గణపురం సంతోష్, ప్రధాన కార్యదర్శిగా రావుల కృష్ణ, కోశాధికారిగా చిలువేరు భాస్కర్‌లను ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు.

## అయ్యప్ప పడిపూజ

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: అయ్యప్ప పడిపూజను భక్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి ఆసిఫాబాద్ పట్టణంలో అనార్థం శ్రీకాంత్ దంపతులు తమ నివాసంలో ఆలయ అర్చకుడు నాగేశ్వర్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజను నిర్వహించారు. గణేషుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి చిత్రపటాలను పూలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా కలశం పూజతో పాటు అయ్యప్పకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు, స్వాములకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బాల ప్రసాద్, స్వాములు ఆశీష్, రమేష్, కేదారి, శ్రీధర్, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా డిసిసి అధ్యక్షురాలి పుట్టినరోజు వేడుక

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పుట్టిరోజు వేడుకలను గురువారం హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ పతాకాలతో కేట్ కట్ చేసి టపాసులు పేల్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంచిర్యాలలో ఐబి లో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలిటి ఆసుపత్రి శంకుస్థాపన స్థలానికి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కర్ణమామిడి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయని రామచంద్రరావు, సింగల్ విండో చైర్మన్ కోటి సత్తయ్య, మాజీ సర్పంచ్ కొట్టె మహేందర్, ఎంపిటిసి గందం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించు అన్ని పథకాలపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గో పాల్ తెలిపారు.గురువారం పెంబి మండల కేంద్రంలోని మ్యాక్స్ లో ఏడీసీసీ బ్యాంకు వారి ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించు పలు రకాల రుణ,భీమా పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరు అన్ని రకాల పథకాలు రుణాలు,బీమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష,పీఎం విశ్వకర్మ,ముద్ర,పీఎంఈజీపీ,పీఎం జీవన్ జ్యోతి,అటల్ పెన్షన్ యోజన, పిఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం,వాటి అనుబంధ రంగాలైన డెయిరీ, కోళ్లు, చేపలు, తేనెటీగలు పెంపకం వంటి రంగాలలో, కుటీర పరిశ్రమ, వ్యాపార,కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి,తహసిల్దార్ లక్ష్మణ్ ఎంపీడీవో రమాకాంత్,ఏడిసిసి బ్యాంకు ఖానాపూర్ శాఖ మేనేజర్ కల్పన,ఎఫ్ఎల్సి మచిందర్ రెడ్డి,సిఎఫ్ఎల్ జాదవ్,రైతులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,యువకులు,వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** పదవ జోనల్ స్థాయి క్రీడా పోటీలలో సిర్పూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఛాంపియన్ షిప్‌గా నిలిచినట్లు ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు తెలిపారు. ములుగు జిల్లాలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ జరిగిన క్రీడా పోటీల్లో అండర్ 14 కబడ్డీలో ద్వితీయ బహుమతి, అండర్ 17 బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ బహుమతి, అండర్ 17 ఫుట్‌బాల్‌లో ద్వితీయ బహుమతి, అండర్ 19 టెన్నికాయిట్‌లో ద్వితీయ బహుమతి అదే విధంగా అథ్లెటిక్స్ విభాగంలో అండర్ 14 డిస్కస్ త్రోలో ప్రథమ బహుమతి, అండర్ 17 క్యాటగిరిలో 100 మీటర్లలో ప్రథమ, తృతీయ, 200 మీటర్లలో ప్రథమ, ద్వితీయ, 400 మీటర్లలో ప్రథమ , 5000 మీటర్స్‌లో ద్వితీయ, డిస్కస్ త్రోలో తృతీయ, లాంగ్ జంప్‌లో ప్రథమ, ద్వితీయ 4100 రిలే అండర్ 17 విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బహుమతులు గెలుపొందారని తెలిపారు. అండర్ 17 విభాగంలో ఆర్. అభిషేక్, ఇండివిజువల్ ఛాంపియన్షిప్, అండర్ 17 అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విజయం సాధించడం పట్ల ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్‌లు ఎస్ సుమన్, టి. గణేష్, పిడి రఘు, పిఇటి సుధాకర్, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## తుడుందెబ్బ జిల్లా కార్యదర్శిగా ధర్ము పటేల్

**ప్రజాపక్షం/జన్నారం :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా కమిటిని ప్రకటించారు. ఈ కమిటిలో రువేత ధర్మ పటేల్‌ను జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కమిటి నియమించింది. ఈ సందర్భంగా ధర్ము పటేల్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల సాధనకు చేస్తున్న కృషిని నాపై నమ్మకంతో రాష్ట్ర, జిల్లా నాయకులు నాకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అందరి సహకారాలతో ఆదివాసులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటానని, తుడుందెబ్బ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## అడవి పందుల దాడిలో ద్వాంసం అయిన పత్తి పంట



**ప్రజాపక్షం/తలమడుగు:** మండల కేంద్రానికి చెందిన రావుల మోహన్ రెడ్డి,ఒక ఎకరం పత్తి పంటను అడవి పందులు ధ్వంసం చేయగా మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి,విస్తరణ అధికారి స్ఫూర్తితో కలిసి గురువారం పత్తి పంటను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అడవి పందుల దాడి నుండి పంటలను రక్షించుకోవడానికి సోలార్, రక్షణతో పాటు సారీలు పంటలకు కట్టుకోవాలని, మందుల షాపులలో అడవిపందులు రాకుండా మందులు దొరుకుతాయని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో రబి సాగుకు అవసరమయ్యే ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని, శనగ విత్తనాల రికార్డులను పరిశీలించి. పలు సూచనలు చేశారు. రావుల మోహన్ రెడ్డి పంచనామా నిర్వహించి, అటవీ అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. వీరి వెంట రైతులు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే..



**ప్రజాపక్షం/ముధోల్:** మండల కేంద్రంలోని కొలిగల్లీ హనుమాన్ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను గురువారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కమ్యూనిటీ హాల్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం అంతా కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.రాబోయే రోజుల్లో సంఘాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులందేలా సహకరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ముధోల్ మండల బీజేపీ అధ్యక్షుడు కోరి పోతన్న,నాయకులు మోహన్ యాదవ్,జీవన్,అనిల్,శ్రీనివాస్,పోతన్న,భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ అప్పగింత



**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :** పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని ఎస్ఐ కమలాకర్ బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సిర్పూర్ (టి) మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆడే విశ్వనాథ్ అనే వ్యక్తి తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసి బాధితుడికి అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## పార్లమెంటులో బిసి బిల్లుకై ప్రధానికి లేఖ



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** ఈ నెల 25వ తేదీ నుండి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాల్లో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి బిసిలకు న్యాయం చేయాలని బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రధాని మోడికి బహిరంగ లేఖను పంపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ, పార్లమెంటులో వెంటనే బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్ వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో ఆరవై శాతం బిసి జనాభా ఉన్నప్పటికి చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు లేకపోవడం బాధాకరం అన్నారు. నలభై సంవత్సరాలుగా ఇందుకు ఉద్యమాలు నడుస్తున్నప్పటికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ బిసి ల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ నెల 25 నుండి జరుగనున్న పార్లమెంటు సమావేశాల్లో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు కర్రె లచ్చన్న, రాష్ట్ర కార్యదర్శి అక్కల రమేష్, సీనియర్ నాయకులు శాఖ పూరి భీమసేన్, అక్కడ సతీష్, ఆరెందుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు..



**ప్రజాపక్షం/సోన్:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజా పాలన,ప్రజా విజయోత్సవ వేడుకలను సోన్ మండలం కాద్గాల్ గ్రామంలో గురువారం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కళాకారులు తమ పాటల ద్వారా ప్రజాపకు వివరించారు.డిసెంబర్ 7 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలు,కళా ప్రదర్శనాల ద్వారా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ఇందులో గ్రామ కార్యదర్శి సుమయ తస్నీన్,తెలంగాణ సాంస్కృతి సారధి కాళాకారులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలలో కెజిబివి విద్యార్థి ప్రతిభ..

**ప్రజాపక్షం/సోన్ :** జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు అదిలాబాద్ లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అండర్ 17 బాలికల పోటీల నిర్వహించారు.ఈ పోటీలలో కేజీబీవీ సోన్ లో 9వ తరగతి చదువుతున్న భువన అత్యుత్తమ ప్రతిభ కనబరించి ఖమంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు గర్వంగా ఉందని స్పెషల్ ఆఫీసర్ తోకల లతాదేవి గురువారం తెలిపారు.విద్యార్థినిని డిఈఓ రామారావు,ఎస్.జి.ఎఫ్ సెక్రెటరీ రవీందర్ గౌడ్,వ్యాయామ ఉపాధ్యాయురాలు ఏర్వాల ప్రియాంక, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అమృత వర్షినికి గోల్డ్ మెడల్

**ప్రజాపక్షం/సోన్ :** విద్యార్థులలోని రచనాత్మక,ఆలోచనత్మక ప్రతిభను వెలికి తీసేందుకు శ్రీ సత్యసాయి సేవా సంస్థ పుట్టపర్తి వారు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండలంలోని కద్దాల్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.ఇచ్చుటక్క మించుటనేది మానవత్వంలోని అసలైన సుగుణములు అనే అంశం పై తెలుగు మీడియంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న అమృత వర్షినికి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతితో పాటు సంస్థ వారు గురువారం బంగారు పతకం అందించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గైడ్ టీచర్ శ్రీదేవి, గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు.

## ఇరుకు రోడ్లలో ట్రాఫిక్ సమస్య పట్టించుకోని అధికారులు..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో రోడ్లపై లారీ అడ్డలో కుక్కలు,పందులు,బేడద వాహనాదారులకు ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులకు కారణమవుతోంది,ముఖ్యంగా ప్రధాన రహదారులపై వాహనాల చోదకులకు రాకపోకలకు పెద్ద ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది.ఈ పరిస్థితి వాహనచోదకులకు ప్రమాదకరంగా మారడమే కాకుండా అత్యవసర సేవలకు,ముఖ్యంగా 108 అంబులెన్స్ సేవలకు,ఆటంకాన్ని కలిగిస్తోంది.స్కూల్,కాలేజ్ విద్యార్థులు,ఉద్యోగులు,సాధారణ ప్రజలు రోడ్లపై పశువుల,కుక్కలు,పందులు,కోతుల వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ప్రజలు అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు.చేసినా పట్టించుకోకపోవడం ఆవేదన కలిగిస్తోంది.అన్నారు.ఖానాపూర్ రోడ్డు వేడల్పు పనులు నిమ్మకు నిరేత్తే విధంగా పనులు ఉండగా ఇరుకు రోడ్లపై ట్రాఫిక్ దుమ్ముతో రోడ్డు ప్రమాదలకు గురవుతున్న ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సాధించాలన్న పట్టుదల, లక్ష్యం ముందు విజయం చిన్నది





**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** సాధించాలన్న పట్టుదల లక్ష్యం ముందు విజయం చిన్నదని నిరూపించి ఒకే ఇంటి నుండి అన్నదమ్ములు సైదారాబాద్ కానిస్టేబుల్స్‌గా శిక్షణ పూర్తి చేసుకుని యువతకు ఆదర్శంగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చిన్నాయపల్లి గ్రామానికి చెందిన రాఘవేందర్, శివకుమార్‌లు. వివరాల ప్రకారం గురువారం నిజామాబాద్ జిల్లా జాన్కంపేట్ నందు సిటిసి పోలీస్ శిక్షణ కేంద్రంలో సైదరాబాద్ కానిస్టేబుల్ శిక్షణను పూర్తి చేసుకుని పాసింగ్ అవుట్ కార్యక్రమంలో దీక్షా పరేడ్ సెకండ్ కమాండర్‌గా రాఘవేందర్ మరెన్నో నిర్వహించారు. చిన్నాయపల్లికి చెందిన రాఘవేందర్ 30 సంవత్సరాలు శివకుమారులు 26 సంవత్సరాలు గల వీరు మొదటి పర్యాయంలో మూడు మార్కుల తేడాతో విజయానికి చేరువగా వచ్చి సెలక్షన్ కానందులకు అసంతృప్తి చెందక మరల అంతే పట్టుదల దృఢ చిత్తంతో విజయంతమ పాదక్రాంతం అవుతుందన్న నమ్మకంతో రెండవసారి కానిస్టేబుల్‌గా పోటీ పడి అన్ని పరీక్షల్లో ఎంపికవ్వటమే కాకుండా తమ గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారు. పట్టుదలతో సాధించాలన్న సంకల్పముంటే విజయం ఉంటుందన్నారు. తమ విజయానికి తమ పెద్దన్న ఆయన కాసీం తల్లిదండ్రులైన ఆంజనేయులు, మణమ్మల సహకారం ఎంతగానో ఉందని, ఈనాటి విజయాన్ని తమ పెద్దన్న తల్లిదండ్రులకు అంకితమన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## పెరిగిన ధరలకు వ్యతిరేకంగా ఉద్యమించండి

### కార్మిక, రైతు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు





**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు వ్యవసాయ కూలీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం హమాల్‌వాడీలో రౌండ్ టేండ్ సమావేశం నిర్వహించి సుధాకర్, దాసు, కంజర భూమయ్యలు మాట్లాడారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. రైతు ఉద్యమ సమయంలో దేశ రైతాంగానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. ఉచిత నాణ్యమైన విద్యా, వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు అప్పగించి చర్యలను ఆపాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఈనెల 26న జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌కెఎం జిల్లా బాధ్యులు వి.ప్రభాకర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, వెంకటేష్, సాయన్న, రమేష్‌బాబు, శివకుమార్, గంగారెడ్డి, శివకుమార్, రాజేశ్వర్, గణేష్, సాయిబాబా, పోశెట్టి పాల్గొన్నార.

# ఘనంగా ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకుని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు చిట్యాల లక్ష్మ ణ్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ముదిరాజ్ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లక్ష్మ ణ్ మాట్లాడుతూ ముదిరాజులు అందరూ ఏకతాటిపై ఉండి ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు సభ్యత్వం కల్పించి, బిసి డి కేటగిరి నుండి బిసి ఏ లోకి మార్చి విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెరువులు కుంటలపై పూర్తి యజమాని హక్కు మత్స్యసంపదపై ముదిరాజులకే సర్వహక్కులు కల్పించే విధంగా జీవో జారీ చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ మహాసభ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏడాది ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి...

## టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/బాన్సువాడ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వ ప్రగతిని ప్రజలకు వివరించే బాద్యత మనందరిపై ఉందని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన ప్రగతిని ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునే బాద్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఆదేశానుసారం పార్టీని క్షేత్రస్థాయిలోమరింత బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

# మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా పోరాటం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. గురువారం రోజున గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మతోన్మాద వ్యతిరేక సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్రముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన 10సంవత్సరాల కాలంలో మతోన్మాదం పెచ్చురిల్లి పోతవుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను గాలి కొదిలి మతాల మధ్య కులాల మధ్య మరణ హోమన్ని సృష్టిస్తున్నదని,దళితుల, ఆదివాసీల ,మైనారటి ముస్లింలపైన తీవ్రమైన దాడులు అత్యాచారాలు హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు.మోదీ కి విదేశాలు తిరగడానికి సమయం ఉంటుంది గానీ, మణిపూర్ లో రెండు తెగల మధ్య మత విద్వేషాను రెచ్చగొట్టి అత్యంత దారుణంగా మహిళాలను చిన్న పిల్లల్ని కాల్చి చంపుతూ, మరణహోమం జరుగుతుంటే మోదీకి గాని కేంద్ర హోమంత్రి అమిత్ షా మణిపూర్ కు వెళ్ళడానికి మాత్రం సమయం లేదా అన్నారు .సనాతన దర్మం పేరుతో బీజేపీ రాజ్యంఏలుతున్నదని,అందుకనే మతోన్మాదం గురించి వామపక్ష పార్టీలుగా ప్రజల్ని చైతన్యం చేయవల్సిన అవసరం మనపైఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శుభకార్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని హరిపురం గ్రామ మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు సుజాత లు నూతనంగా నిర్మించిన గృహానికి గురువారం గృహప్రవేశ కార్యక్రమం మహోత్సవం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందంప్రేమలత, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీగీతారాణి దంపతుల తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై సంపత్ రావు సుజాతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,ముత్తారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కోల విజయ్ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షుడు చెనవేన శ్రీనివాస్,యార సుధాకర్,మాజీ వార్డు సభ్యులు అకోజ్ అశోక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో, గురువారం రోజు మధ్యాన్నం 12.00 గంటలకు వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో, వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించినారు. ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల మరియు టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం మళ్లీ ఈనెల 23 నుండి డిసెంబర్ నెల 9 వ తేది వరకు ఉండునని ఆర్డీఓ తెలిపారు. హార్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఓటరు నమోదు చేయించుకోవాలని ఆర్డీఓ కోరారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు చేసుకున్న వారి జాబితా ఈ నెల 23 న ప్రకటించబడునన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు. ఫామ్ 6,7,8 ల ద్వార ఓటరుగా నమోదు, చేర్పులు, మార్పులు చేసుకోవచ్చునన్నారు. ఇట్టి సమావేషమునకు రాజకీయపార్టీల ప్రతినిధులు వి.నిత్యానందరావు కాంగ్రెస్, పలాస నరేందర్ బి.అర్.ఎస్, పిన్నింటి హన్మాండ్లు బి.జే.పి, సిహెచ్ రామస్వామి గౌడ్ టిడిపి పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మండల తహశీల్దార్ ఎస్.మహేష్ కుమార్ మరియు ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

# గుడి నిర్మాణం చేపట్టాలని టిటిడి చైర్మన్‌ను కోరిన గంగుల



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంకు మళ్లీ అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే అట్టహాసంగా భూమి పూజ జరిగి నిర్మాణం వైపు అడుగులు పడిన సమయంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ రావడంతో నిర్మాణంలో ఆలస్యం జరిగింది. దీంతో మళ్లీ భుజాన వేసుకున్న గంగుల కమలాకర్ గుడి నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే గురువారం మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆద్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆద్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ఎ నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా గుడి నిర్మాణం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తీసుకున్న చొరవ 10 ఎకరాల భూమి కేటాయింపు విషయాన్ని వివరించారు. అలాగే టిటిడి బోర్డు రూ.20 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని వివరించారు. కరీంనగర్‌లో వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రజల చిరకాల వాంఛ అని, తప్పకుండా నిర్మాణం వెంటనే చేపట్టాలని నాయుడుకు వివరించారు. విషయాన్ని పూర్తిగా విన్న నాయుడు దేవస్థానం నిర్మాణం వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లుగా గంగుల కమలాకర్ తెలిపారు. నిర్మాణం విషయాన్ని అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని నాయుడు తెలిపినట్లుగా గంగుల కమలాకర్ తెలిపారు. తమ విజ్ఞప్తిపై చైర్మన్ అత్యంత సానుకూలంగా స్పందించారని తెలిపారు.